ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

ఆదివారం 06 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:21



## యాప్ లలో కాదు యూరియా షాపుల్లో కావాలి

- నిజామాబాద్ గ్రామ రైతుల ఆందోళన
- సిరిసిల్ల కోనరావుపేట రహదారిపై రాస్తారోకో

**కోనరావుపేట,సెప్టెంబర్.05(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో యూరియా కొరతతో రైతులు రోడ్డెక్కారు. మిగతా 2 లో

# విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి



- సామాజిక విలువలు, క్రమశిక్షణ అంశాలు బోధించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఐడీఓసీలో ఘనంగా సన్మానించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ -05 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 37 మంది ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. మిగతా 2 లో



# కోర్కల్‌లో కాంగ్రెస్ జోరు.. భారీ చేరికలు

- సర్పంచ్, వార్డు సభ్యులు సహా 150 మంది కాంగ్రెస్ తీర్థం
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం: వొడితల ప్రణవ్

**వీణవంక, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

వీణవంక మండలంలో కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇందులో భాగంగా శనివారం కోర్కల్ గ్రామంలో భారీగా చేరికలు జరిగాయి. మిగతా 2 లో

# విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడంతో మిగతా వారికి మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత విద్యార్థులపై ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని స్పష్టం చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, మహాత్మా జ్యోతి రావు పూలే దంపతుల బోధనలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. టీచర్లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి విద్యార్థి మనో వికాసం, సమాజ విలువలు, కట్టుబాట్లు, క్రమశిక్షణ అంశాలపై బోధించాలని సూచించారు.విద్యార్థుల్లో పోటీతత్వం పెంచాలని, అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఉదయం పూట టిఫిన్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

### విద్యకు అధిక ప్రాధాన్యం

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే 11 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో రెండు స్కూళ్లు రానున్నాయని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించామని వివరించారు. విద్యలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని పేర్కొన్నారు.

### విద్యార్థులకు రోల్ మోడల్ టీచర్లు..

విద్యార్థులకు టీచర్లు రోల్ మోడల్ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తాను టీచర్స్ డే రోజు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాను ఆరో తరగతిలో పద్యం, స్పీచ్ ఇవ్వడం మరిచిపోలేని అనుభూతి అని గుర్తు చేశారు. అప్పటి తమ మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఖర్గోన్ జిల్లా కలెక్టర్ ను కలిసి ఆమె మాటలతో స్ఫూర్తి పొందానని వివరించారు. ప్రతి ఏడాది జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున అదే విషయం గుర్తుకు వస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లాలో ఉపాధ్యాయులు ఎంతో చక్కగా విధులు నిర్వర్తించి .. ప్రక్రియ సాఫీగా సాగేలా సహకారం అందించారని కొనియాడారు. పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ), విద్యాలయాల్లో విద్యార్థుల నమోదులో మెరుగైన సేవలు అందించారని గుర్తు చేశారు. జిల్లాలో పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ) ప్రక్రియను ఖమ్మం జిల్లా నుంచి టీచర్స్ వచ్చి చూశారని తెలిపారు. ప్రతి విద్యార్థిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థి ఇష్టపడే టీచర్ బోధించే సబ్జెక్ట్ ను ఇష్టపడతారని వివరించారు. టీచర్ రోల్ మోడల్ గా తీసుకుంటారని తెలిపారు. ప్రతి టీచర్ ప్రవర్తన కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులను ఉత్తములగా తీర్చిదిద్దడంలో టీచర్లు కీలకమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎందరో ఉన్నత స్థానాలకు ఎదిగారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు.

### ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందినది వీరే..

జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన హెచ్ ఎంలు, పీడీ, పీఈటీలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, కేజీబీవీ ఎస్ఓ, సీఆర్టీ, పీజీ సీఆర్టీలు, ఐఈ ఆర్పీలు పొందినది వీరే..చిట్నేని శ్రీకాంత్ రావు, టీ మనోహరాచారి, ఆడెపు రాజేశం, అజ్మీరా మదన్ లాల్, గుర్రం సందీప్, నర్ర శ్రీనివాసరెడ్డి, టీ మధుకర్ రెడ్డి, గంప లక్ష్మీనారాయణ, ఎం లక్ష్మయ్య, మోహమ్మద్ రహీం, సీహెచ్ రమాదేవి, ఎం కోటేశ్వర్, కొప్పు రాములు, వెంగల మహేష్, మాదాడి వెంకటరావు, కుమ్మరి మల్లేశం, సీహెచ్ మాధవి లత, ఎన్ కనకయ్య, ఈ శ్రీనివాస్, కపిల్ల నరేష్, రామగిరి స్వరాజ్యలక్ష్మి, కొత్తపల్లి మమత, యాస శ్రీలత, డీ రఘు, ఎం సుజాత, బోనగిరి రాజేందర్, ఊతం విజయకుమార్, దరిపెల్లి రాజేశం, బొల్లి రమేష్, అణువోజు రాజు, తెల్ల వకుల, మేకల పద్మ, మామిళ్ల విఠల్, కే జయలక్ష్మి, ఆర్ వసంత, బి సుధారాణి, టి గీత అవార్డులు పొందారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా విద్యాధికారి మొండయ్య,కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్కల్‌లో కాంగ్రెస్ జోరు..భారీ చేరికలు

మొదటిపేజీ తరువాయి

కోర్కల్ గ్రామ సర్పంచ్ రమ్యకృష్ణఅనిల్, వార్డు సభ్యులు, కుల సంఘాల అధ్యక్షులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కలిపి సుమారు 150 మంది హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ప్రణవ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. ఇసుకపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు కాంగ్రెస్ ప్రభుత్వం సాండ్ ట్యాక్స్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడంతో ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరడంతో వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ప్రజలకు మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా తాము పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు.అనంతరం గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ప్రణవ్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.





### అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు: ప్రణవ్

నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తున్నామని వొడితల ప్రణవ్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు ప్రధాన అజెండాలుగా తీసుకుని ముందుకు సాగుతున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా కోర్కల్ గ్రామం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలో చేరడం శుభపరిణామమని అన్నారు. కోర్కల్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అవసరమైన నిధులు కేటాయించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులను చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు , మండల నాయకులు, మైనారిటీ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాప్ లలో కాదు యూరియా షాపుల్లో కావాలి

మొదటిపేజీ తరువాయి

యూరియా కోసం ఆన్లైన్ యాప్ ల చుట్టూ తిప్పుకోవడం ఆపి, నేరుగా షాపుల్లోనే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ శనివారం సిరిసిల్ల–కొనరావుపేట ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు.వరి పంటకు యూరియా కీలక సమయంలో దొరకడం లేదని, యాప్ లో బుక్ చేస్తే ఓటీపీ రావడం లేదని, సర్వర్ పనిచేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా ఎరువుల దుకాణాల ముందు గంటల కొద్దీ క్యూలో నిలబడినా ఫలితం లేదని వాపోయారు.

### రైతుల మాటల్లోనే...

యాప్ లలో బుక్ చేసుకోవడం మా వల్ల కాదు. గ్రామంలోని సొసైటీలో, షాపులోనే యూరియా ఇస్తే మా పంటలు బతుకుతాయి. యాప్ లలో కాదు, షాపుల్లో కావాలి“ అని నిజామాబాద్ రైతులు నినదించారు.ఈ ఆందోళనతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అధికారులు స్పందించి తక్షణమే యూరియా కొరతను పరిష్కరించాలని రైతులు కోరారు.

# రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**ముస్తాబాద్: సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో సెప్టెంబర్ 8, 2026న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న "రెడ్ల నిరసన దీక్ష"కు సంబంధించిన పోస్టర్‌ను శనివారం రెడ్డి సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కుంభాల మల్లారెడ్డి, ముస్తాబాద్ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి ఆగం రెడ్డి, ఆత్మ చైర్మన్ కొండం రాజిరెడ్డి తదితరులు పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోసర్ల రాజిరెడ్డి, ముద్దం రాజిరెడ్డి, కరెడ్ల తిరుమల్ రెడ్డి, ఎద్దండి నరసింహారెడ్డి, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, బిక్షపతి రెడ్డి తదితర రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# కృష్ణారావుకు కలం గోల్డెన్ వరల్డ్ రికార్డు అవార్డు

**సుల్తానాబాద్, సెప్టెంబరు 5:( ప్రజా జ్యోతి)**

మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన వాస్తు ప్లానర్ పురం కృష్ణారావుకు అరుదైన గౌరవం దక్కింది. వాస్తు రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా కలం గోల్డెన్ వరల్డ్ రికార్డ్ అవార్డు లభించింది. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో శనివారం జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. వాస్తు రంగంలో పలు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కృష్ణారావు.. వివిధ నిర్మాణాలకు వాస్తు ప్రణాళికలు రూపొందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నిర్మాణ స్థల పరిశీలన, వాస్తు ప్రణాళికల రూపకల్పనలో అనుభవంతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో కలం గోల్డెన్ వరల్డ్ అవార్డుకు ఎంపికై చెన్నైలో పురస్కారం అందుకున్నారు. కాట్నపల్లి గ్రామానికి చెందిన కృష్ణారావుకు ఈ గౌరవం దక్కడంపై గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. వాస్తు రంగంలో మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ పురస్కారం తనకు ప్రోత్సాహంగా నిలుస్తుందని కృష్ణారావు తెలిపారు.




# గార్డియన్ ఉపాధ్యాయులకు సీఐ చేతుల మీదుగా ఘన సన్మానం

**జమ్మికుంట,సెప్టెంబర్05 (ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు గురువులే మార్గదర్శకులని సీఐ రామకృష్ణ గౌడ్ అన్నారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గార్డియన్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ, రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీటీఎల్ఎఫ్ అధ్యక్షుడు రహమాన్, జర్నలిస్టులు నసిరుద్దీన్, యూసుఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గీతా విద్యాలయంలో జన్మాష్టమి వేడుకలు

**చొప్పదండి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని గీతా విద్యాలయం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో విద్యార్థిని,విద్యార్థులు గోపిక వేషధారణలతో అలరించి ఉట్టిని కొట్టారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ భగవద్గీతలో అర్జునుడికి మార్గదర్శకంగా ఉపదేశించిన మాటలలో కొన్ని అయిన కర్మ, నిర్వహణ,ధర్మం,జ్ఞానం మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు. మనం కూడా అదే మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# గురుపూజోత్సవం....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి)**


ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో శనివారం రోజున గురుపూజోత్సవం నిర్వహించారు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు మండల కేంద్రంలో తమ గురువైన జల్లి చంద్రయ్య కు మండల వనరుల కేంద్రంలో ఉద్యోగులు ఎం ఐ ఎస్ రోషిని కంప్యూటర్ ఆపరేటర్ దాసర్ లావణ్య గురువును సన్మానించారు.



# కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొడ్డే శ్రీకాంత్

**కరీంనగర్, సెప్టెంబర్05 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా జమ్మికుంట కి చెందిన దొడ్డే శ్రీకాంత్ నియమితులయ్యారు. టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఎస్సీల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా దళితుల సమస్యలను గుర్తించి పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయికి తీసుకెళ్తానన్నారు. తనపై నమ్మకం ఉంచిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్‌బాబు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అరుణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## - తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారు......

## - ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన.....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**



ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారి లక్ష్య సాధనకు మార్గనిర్దేశం చేసి, ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సందర్శించి, విద్యార్థుల విద్యాభ్యాసం , వారు సాధించాలనుకుంటున్న లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. మనకు జన్మనిచ్చేది తల్లిదండ్రులైతే.. మన జీవితానికి జ్ఞానాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించేది ఉపాధ్యాయులని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని,విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని జిల్లా ఎస్పీ గారు అన్నారు. నేను ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఈ స్థాయిలో ఉన్నానంటే, నాకు విద్యాబుద్ధులు నేర్పి, మంచి మార్గాన్ని చూపించిన నా గురువుల పాత్ర ఎంతో ఉందని ఎస్పీ గారు తన గురువులను ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు. గురువులు విద్యార్థులకు మార్గం చూపించే దిక్సూచి వంటివారాని,విద్యార్థులు గురువులు చూపిన మార్గంలో క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని,సేవలను కొనుయాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.విద్యార్థి దశలో సోషల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ లు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశ్రమ బాలికకు ఎంబీబీఎస్ సీటు

## - అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి:**

తబిత ఆశ్రమంలో చిన్ననాటి నుంచి ఉంటూ చదువుకున్న అనాథ బాలిక వి. సంధ్య తన ప్రతిభతో ఎంబీబీఎస్ సీటు సాధించి స్ఫూర్తిగా నిలిచిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.పెద్దపల్లి జిల్లా తబిత ఆశ్రమంలో 1వ తరగతి నుంచి విద్యాభ్యాసం కొనసాగించిన సంధ్య ఇంటర్‌లో 955 మార్కులు సాధించింది. వైద్య విద్యలో చేరాలన్న ఆమె లక్ష్యాన్ని గుర్తించిన కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నీట్ ఆన్‌లైన్ కోచింగ్ అందేలా ఏర్పాట్లు చేశారు. కోచింగ్‌ను సద్వినియోగం చేసుకున్న సంధ్య నీట్‌లో ప్రతిభ కనబరిచి భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.సంధ్యను కలెక్టర్ అభినందిస్తూ, ఆమె ఎంబీబీఎస్ విద్య పూర్తయ్యే వరకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందిస్తామని తెలిపారు. ఇతర ఆశ్రమ బాలబాలికలు కూడా సంధ్యను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ మార్కెట్ యార్డ్‌లో రూ. 67 లక్షలతో నూతన షెడ్ల నిర్మాణం

## - పాలకవర్గ సమావేశంలో తీర్మానం

**వేములవాడ,సెప్టెంబర్,05:ప్రజాజ్యోతి.**

వేములవాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, వ్యాపారుల సౌకర్యార్థం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో రూ. 67 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా షెడ్లు (సెటర్లు) నిర్మించేందుకు పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా పాలకవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ... మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వర్షం, ఎండల నుండి ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు పాడవకుండా ఉండేలా ఈ నూతన షెడ్ల నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించి అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట సెప్టెంబర్5(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల ఆవరణలో శనివారం సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలను వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే రూపొందుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం సామాజిక బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, సుమంగళి, శోభ, మహాలక్ష్మి, సునంద, మౌనిక, కళ్యాణి, శమీమా, రేణుక, జలజ, శాంత, పద్మ, రేణుక, స్వాతి, సునీత, ఉష, లావణ్య తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు



## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం మంగళపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాంతి కిరణ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన సందర్భంగా మంగళపల్లి గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్కూలు పిల్లలతో మమేకమై చదువు నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సన్మాన గ్రహీత శాంతి కుమారు మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలకు మరింత మెరుగ్గా బోధనను అందించి సేవలను కొనసాగిస్తానని అన్నారు. తనను సన్మానించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బడుగు నరేష్, శేఖర్, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, పెద్దెల్లి అంజయ్య, ఎనుగందుల శ్రీకాంత్ ,కడారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన తాసిల్దార్ కు బొప్పాపూర్ గ్రామపంచాయతీ ఆత్మీయ సన్మానం.....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా విధులు నిర్వర్తిస్తున్న ఎల్లారెడ్డిపేట తాసిల్దార్ దివ్య జ్యోతి కి ప్రభుత్వ కార్యాలపాల సందర్శనకు వెళ్లిన సందర్భంగా బొప్పాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సన్మానాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ వార్డు సభ్యులు లు కార్యదర్శి సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 5( ప్రజాజ్యోతి)**

రాచర్ల గొల్లపల్లి గౌడ సంఘ ఎన్నికలు శనివారం జరుగాయి సభ్యుల అందరి తీర్మానం తో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు అధ్యక్షులుగా కొండ నర్సా గౌడ్ ఉపాధ్యక్షులుగా పందిర్ల రవికాంత్ గౌడ్ కొండ దేవా గౌడ్ ప్రధాన కార్యదర్శిగా పాముల లక్ష్మణ్ గౌడ్ క్యాషియర్ గా పందిర్ల సుధాకర్ గౌడ్ సలహాదారులుగా ఆకుల నాగభూషణం గౌడ్ కొండ చిన్న నర్సాగౌడ్కార్యవర్గ సభ్యులుగా: కొండపర్శ గౌడ్ పాముల నాగరాజు తీగల అంజాగౌడ్ పాముల వినయ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# బోధనలో అంకితభావానికి.. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

### - మటేటి కృష్ణప్రియకు జిల్లా స్థాయి అవార్డు..

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా అందజేత



**సుల్తానాబాద్, సెప్టెంబరు 5:(ప్రజా జ్యోతి)**

విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు వారి సమగ్ర వికాసానికి కృషి చేస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉపాధ్యాయురాలు మటేటి కృష్ణప్రియకు పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. పెద్దపల్లిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, నాణ్యమైన బోధన అందించడం, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకతను పెంపొందించేందుకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. ఉపాధ్యాయ వృత్తిని బాధ్యతగా భావిస్తూ ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని వెలికితీసేలా కృష్ణప్రియ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. విద్యార్థుల విజయాలే లక్ష్యంగా ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని ఇండియన్ పబ్లిక్



పాఠశాల చైర్మన్ మటేటి సంజీవ్‌కుమార్ అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొంటూ కృష్ణప్రియను అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## జెడ్ పి హెచ్ ఎస్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చొప్పదండి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని (డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి) చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు)లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. జలీల్ మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువనుపెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య అనుబంధం శాశ్వతమైందని అన్నారు. ఉపాధ్యాయుల సలహా, సూచనలతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె.పద్మ, కే. పుష్పలత,ఎస్. శారద, టీ.వీరేందర్, కే. కృష్ణ, కె.శ్రీలత, ఎండీ. షరీఫ్, ఎస్. లక్ష్మి ఏ.హరిలీలా, వి.వేణు మాధవ్, కే. సుదర్శనచారి,కె. చంద్రశేఖర్, ఎం.సుమ, సిఆర్పిలు బి.శ్రీనివాస్, యన్.అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాచర్ల గొల్లపల్లిలో గౌడ సంఘం నూతన కార్యవర్గం....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గౌడ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి నూతన గౌడ సంఘ అధ్యక్షుడు మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు గౌడ సంఘం అధ్యక్షునిగా కొండ నరసయ్య గౌడ్ ఉపాధ్యక్షులుగా పందిర్ల రవికాంత్ గౌడ్ కొండ దేవా గౌడ్ ప్రధాన కార్యదర్శిగా పాముల లక్ష్మణ్ గౌడ్, క్యాషియర్గా పందిర్ల సుధాకర్ గౌడ్, సలహాదారులుగా ఆకుల నాగభూషణ గౌడ్ కొండ చిన్న నరసయ్య గౌడ్ కార్యవర్గ సభ్యులు కొండపర్శ గౌడ్ పాముల నాగరాజుగౌడ్ తీగల అంజా గౌడ్ పాముల వినయ్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సభ్యులు తెలియజేశారు.



# గాయత్రి కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జే. రవీందర్‌తో పాటు అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఎన్నో కష్టాలను అధిగమించి అత్యున్నత విద్యను అభ్యసించారని తెలిపారు. ఉపాధ్యాయుడిగా, ప్రొఫెసర్‌గా, వైస్‌ఛాన్స్‌లర్‌గా పనిచేసి దేశ ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా అత్యున్నత పదవులను అధిరోహించారని కొనియాడారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారంతో సత్కరించిందన్నారు. విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, ఆయన రచనలు మరియు పుస్తకాలను చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. రాధాకృష్ణన్ జన్మదినాన్ని దేశవ్యాప్తంగా గురుపూజోత్సవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అజ్ఞాన అంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే వ్యక్తి గురువు అని, తల్లిదండ్రుల తర్వాత సమాజంలో గురువుకు అత్యున్నత స్థానం ఉందన్నారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి




విద్యార్థులకు పాఠాలు బోధించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా అన్ని రంగాల్లో పెద్దపల్లి ముందంజ

## - కేటీఆర్ అసత్య ప్రచారాలు మానుకోవాలి

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చీకురాయి రోడ్ నుంచి జెండా చౌరస్తా వరకు సాగిన ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. పెద్దపల్లి



నియోజకవర్గంలో సన్నధాన్యానికి రూ.80.68 కోట్ల బోనస్ రైతులకు చెల్లించామని తెలిపారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటికే 3 వేల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. మరో పది రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక చేపడతామన్నారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డుకు రూ.88 కోట్లు విడుదల చేయించామని, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకలకు విస్తరించేందుకు రూ.53 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఆర్డీఓబీ పనులు రెండు, మూడు నెలల్లో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. అవినీతి రహిత పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని విజయరమణ రావు హితవు పలికారు. కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో అక్రమ మట్టి తవ్వకాలకు అడ్డూ అదుపు ఏదీ?

## - ఫిర్యాదులు చేసినా స్పందన కరవు.. అధికారుల తీరుపై రాంరెడ్డి ఆవేదన

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 05 ప్రజా జ్యోతి:**

పెద్దపల్లి జిల్లాలో అక్రమ మట్టి, మొరం తవ్వకాలు, రవాణా విచ్చలవిడిగా సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని శాంతానగర్ రెండో వార్డుకు చెందిన సానికొమ్ము రాంరెడ్డి ఆరోపించారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత నెల రోజులుగా అక్రమ తవ్వకాలు, రవాణాపై రెవెన్యూ, మైనింగ్, పోలీసు, రవాణా శాఖల అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా చర్యలు కనిపించడం లేదన్నారు. పెద్దపల్లి పరిధిలో రోజుకు సుమారు 100 నుంచి 150 ట్రిప్పుల వరకు అక్రమ మట్టి రవాణా జరుగుతోందని ఆయన ఆరోపించారు. భోంపల్లి, కన్నాల, మద్దికుంట ప్రాంతాల్లో ఉదయం నుంచే మట్టి వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసి, వాటి రిసిప్ట్‌లను వాట్సాప్ ద్వారా పంపించినా స్పందన లేదన్నారు. మైనింగ్ అధికారులను సంప్రదిస్తే పోలీసులను ఆశ్రయించాలని, పోలీసులను సంప్రదిస్తే తమ పరిధి కాదన్నట్లుగా సమాధానాలు ఇస్తున్నారని రాంరెడ్డి వాపోయారు. "నేను అంధుడినైనా అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై ఆధారాలు సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాను. కళ్లున్న అధికారులు మాత్రం కళ్లారా చూస్తూ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?" అని ప్రశ్నించారు. భోంపల్లి, కన్నాల ప్రాంతాల్లో




జరుగుతున్న అక్రమ మొరం తవ్వకాలపై సమగ్ర విచారణ చేపట్టి, రాత్రి వేళల్లో, వారాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అక్రమ రవాణాలో వినియోగిస్తున్న టిప్పర్లు, యంత్రాలను స్వాధీనం చేసుకుని బాధ్యులపై కేసులు నమోదు చేయాలని కోరారు. అక్రమ మట్టి రవాణా వెనుక రాజకీయ పలుకుబడి ఉందని ఆయన చేసిన ఆరోపణలపై కూడా అధికారులు విచారణ జరిపించాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పల్లిమక్త ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల పరిశీలన

## - ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో స్నిగ్ధ

**కోనరావుపేట,సెప్టెంబర్. 05 (ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) స్నిగ్ధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం పాఠశాలను సందర్శించిన ఆమె, పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొన్ని తరగతి గదులు శిథిలావస్థలో ఉండటాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. భోజన నాణ్యత, పరిశుభ్రతపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రజిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణరాష్ట్రఆర్.ఎం.పి,పి.ఎం.పి.వైద్యులసమావేశం శంకర్,అధ్యక్షులు,రాష్ట్రఅనుభవ వైద్యుల సంఘము

**వేములవాడ,సెప్టెంబర్,05:ప్రజాజ్యోతి.**

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న ప రిస్థితులు,పెరుగుతున్నకేసులతోఆర్.ఎం.పి. ,పి.ఎం.పి. వైద్యులు భయాందోళనలో,దుర్భరమైనపరిస్థితుల్లోకొట్టుమిట్టాడుతున్నారు.... రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 700 మంది వైద్యులపైఅక్రమకేసులు నమోదయ్యాయి.వీటికిపరిష్కార మార్గం ఏమిటి? అక్రమం గా పెడుతున్న కేసులను ఎలా ఎ దుర్కోవాలి? అనే భరోసా ఇవ్వ డం కోసం రావాలి......అనుభవ వైద్యుల సంఘాల స మైక్య రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన సమా వేశంఏర్పాటు చేశారు.... తెలంగాణ లోని పట్టణ, గ్రామా లలో పనిచేసే ఆర్.ఏం. పి, పి. ఏం. పి, వైద్య సోదరులు హాజ రు కావాలి అని









కోరారు...తేదీ:06/09/2026,ఆదివారంమధ్యాహ్నం 1:30 నిమిషాల నుండి సుందరయ్య విజ్ఞాన భ వన్, బాగ్ లింగంపల్లిలో జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా ప్రొఫెసర్ కోదండరాం ఏమ్మెల్సీ,డాక్టర్ గోవింద్ రెడ్డి వి జ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్ పాల్గొంటారు....ఇది ఏ ఒక్క సంఘానిది కాదు. ఇది మన కోసం, మన వ్యవస్థ కోసం, వ్యవస్థ పడుతున్న బాధ కోసంఏర్పాటుచేసినసమావేశంకాబట్టి సంఘాల నాయకులు అనేతేడాలేకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నఆర్ .ఎం.పి.,పి.ఎం.పి.వైద్యమిత్రులందరూస్వచ్ఛందంగా పాల్గొని ఈ మీటింగ్ ను విజయవంతం చేయాలని కోరా రు....బ్రతుకుభరోసావ్యవస్థమనుగడ –అక్రమకేసులనుఎలాఎదుర్కోవాలి? జరుగుతున్నదాడులను ఎలా నిలువరించాలి?ఇది ప్రతి ఒక్క వైద్య మిత్రుడి బాధ్యత. ఇక్కడి నుంచే మన పోరాటం మొదలవుతుంది.. అందరూ ఈఅంశాన్ని గమనిం చికంకణబద్ధులైఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.తేదీ: 06/09/2026,ఆదివారంసమయం: మధ్యాహ్నం 1:30 నిమిషాల నుండి సాయంత్రం 5:00 గంటల వరకువేదిక: సుం దరయ్యవిజ్ఞానభవన్,బాగ్,లింగంపల్లి,నారాయణగూడ – ఫస్ట్ ఫ్లోర్, మెయిన్ హాల్ పోరాడితే పోయేదేమీ లేదు – గత 50సంవత్సరాలనుండి సేవ చేసాము, ఎలాంటి సేవ చెయ్యని,కులాల వారిగా పింఛ న్ లు ఇస్తున్న ప్రభుత్వాలు సంవత్సరాలకొద్దీ ప్రజలు కు సేవ చేసిన మనను ప్రక్కకు పెట్టారు, అందుకే మనము ఐక్యత చాటుదాం.

# రైతులు శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలి





**ఇల్లందకుంట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

మల్యాల రైతువేదికలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) తరపున రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం, పంటల సాగు యాజమాన్యం, వాతావరణ మార్పులు, పంటలపై చీడపీడల ప్రభావం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ వరి కోతల అనంతరం మిగిలే కొయ్యకాలను కాల్చకుండా నాచురల్ గ్యాస్ ప్లాంట్‌కు తరలించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, పాడి పశువుల పెంపకం ప్రాధాన్యతను వివరించారు.ఏడీఏ సునీత మాట్లాడుతూ ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందకుండా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు పంటలపై చూపే ప్రభావాన్ని వివరించారు. ఆయిల్‌పామ్ సాగుతో పాటు ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని కోరారు.అనంతరం పత్తి, వరి పంటలను సందర్శించి సాగు యాజమాన్యం, ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. వరి పంటలో తడిపొడి విధానాన్ని అమలు చేసే పద్ధతిని పరిశీలించి రైతులకు వివరించారు. వానాకాలం సీజన్‌లో సాగు చేసిన పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైతులు తమ సాగు వివరాల నమోదులో వాలంటీర్లకు సహకరించాలని సూచించారు.కేవీకే ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరి, పత్తి పంటల్లో ఆశించే చీడపీడలు, వాటి నివారణ చర్యలను వివరించారు. బీటీ, నాన్‌బీటీ రకాల వినియోగం, క్రిమిసంహారక మందులను పిచికారీ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. సూర్యనారాయణ, ఏఈఓలు రాకేష్, మమత, సంగీత, మల్యాల సర్పంచ్ కొరకండ్ల స్వరూప శ్రీనివాస్, లక్ష్మాజిపల్లి సర్పంచ్ ముష్కే రేణుక కుమారస్వామి, వాగొడు రామన్నపల్లి సర్పంచ్ చింతం శ్రీలత రాంబాబు, కనగర్తి సర్పంచ్ రామంచ సంపత్, మల్యాల పీఏసీఎస్ చైర్మన్ ఉప్పుల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఉడత వీరస్వామితో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కొలనూరు రామన్నపేట బ్రిడ్జి పనుల్లో జాప్యం వద్దు

### - నాలుగు నెలల్లో పూర్తి కావాలి
### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కొనరావుపేట, ఆగస్టు.05(ప్రజా జ్యోతి)**

కోనరావుపేట మండలం కొలనూరు రామన్నపేట మధ్య మంజూరైన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం చేయవద్దని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సంబంధిత కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు.కోనరావుపేట మండలం శనివారం విప్ కొలనూరు రామన్నపేట బ్రిడ్జి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ జాప్యం కారణంగా పనులు ఆలస్యంగా ప్రారంభం కావడంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇటీవల కాంట్రాక్టర్ పనులు చేయకపోవడంతో టెండర్ ప్రక్రియ నిర్వహించాలని సూచించినప్పటికీ, గతంలో ఉన్న కాంట్రాక్టర్‌నే పనులు చేపడుతున్నట్లు అధికారులు విప్‌కు వివరించారు. పనులు ప్రారంభించడంలో జరిగిన జాప్యంపై ఆది శ్రీనివాస్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను ముమ్మరం చేయాలని, నాలుగు నెలల్లోగా బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.





## టీ జీ ఓ ఆధ్వర్యంలో ఉత్తమ అధ్యాపక అవార్డుల ప్రధానం

**రాజన్న సిరిసిల్ల ప్రతిరోజు సెప్టెంబర్ 5( ప్రజా జ్యోతి)**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పవిత్ర వృత్తిని నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న (అన్ని మండల లోని)పలువురు అధ్యాపకులకు టీ జీ ఓ , (టి.జి.ఒ), తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున సంఘ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జబీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానం చేసే కార్యక్రమం జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో చేపట్టారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే, తరగతి గదిలో తలరాతను మార్చే శక్తి ఉపాధ్యాయులకు ఉందని, వారిని గౌరవించాల్సిన అవసరం ప్రభుత్వం పైనే కాదు, సమాజం లోని ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు, ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ శరత్ కుమార్ గారి చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేసారు, శరత్ కుమార్ మాట్లాడుతూ మరింతగా పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, ఉత్తమ అవార్డులు పొందిన వారిలో 1.సామల వివేకానంద్(సిరిసిల్ల బాలుర కళాశాల), 2.బాలసాని ప్రవీణ్ (బాలికల కళాశాల-సిరిసిల్ల), 3.పర్శరాములు (ఎల్లారెడ్డిపేట), 4.శ్రీధర్ (గంభీరావ్ పేట్), 5.మురళి (ముస్తాబాద్),6.ఆర్. శేఖర్ (వేములవాడ కళాశాల), 7.జెల్ల సుమన్ (రుద్రంగి), 8.డి రమేష్ బాబు(చందుర్తి), 9.కనకయ్య(కోనరావుపేట)10.పి.యాదగిరి(ఇల్లంతకుంట కళాశాల)ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సెక్రటరీ బొల్గం సాగర్, కోశాధికారి రసూల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువులకు ఘన సన్మానం

## - జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా



**కోనరావుపేట,సెప్టెంబర్.05 (ప్రజాజ్యోతి)**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోనరావుపేట మండలం బావుసాయిపేట జిల్లా పరిషత్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, సమాజంలో గురువుల స్థానం ఉన్నతమైనదని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరపున ఎల్లప్పుడూ సహకరిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఇసుక రీచ్ లపై డీఎల్ఎస్సీ సమావేశం

## - మైనింగ్, నీటి పారుదల, భూగర్భ, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ -05 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ అభివృద్ధి పనులు, నిర్మాణాలు, వాణిజ్య నిర్మాణాల కోసం గుర్తించిన నూతన ఇసుక రీచ్ లపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నూతన ఇసుక రీచ్ ల కోసం మైనింగ్ శాఖ, నీటి పారుదల, భూగర్భ, రెవెన్యూ, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అధికారుల ఆధ్వర్యంలో జిల్లాలోని పలు ఇసుక రీచ్ లు పరిశీలించగా.. దానిపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం డిస్ట్రిక్ట్ లెవెల్ శాండ్ కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, నిర్మాణాలు, వాణిజ్య నిర్మాణాల కోసం నూతన ఇసుక రీచ్ ల ఏర్పాటుపై చర్చించామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో టీజీఎండీసీ పీఓ శ్రీనివాస్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, టీజీ, నీటి పారుదల శాఖ అధికారులు ప్రశాంత్, కిషోర్ కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్లు మహేష్, మురళి, భూగర్భ జల శాఖ, పంచాయతీ రాజ్, మిషన్



భగీరథ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ టీషర్టుల పంపిణీ

**ముస్తాబాద్, సెప్టెంబర్ 5 ( ప్రజా జ్యోతి )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ పాఠశాలలో విద్యార్థులకు సుమారు రూ.20 వేల విలువైన స్పోర్ట్స్ టీషర్టులను గూడెం గ్రామానికి చెందిన చిట్నేని వెంకటేశ్వర్ రావు ఉచితంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన, పాఠశాలలోని విద్యార్థులందరికీ టీషర్టులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో చక్కగా రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలకు కూడా కొంత సమయం కేటాయించి, క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు క్రీడా దుస్తులను ఉచితంగా అందజేసిన చిట్నేని వెంకటేశ్వర్ రావును అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి రవీందర్, కాంప్లెక్స్ హెచ్ఎం రాజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ గౌడ్, అంజయ్య, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు శీలం పద్మ, గోండయ్య, శ్రీనివాస్ గౌడ్, రజిని, సంతోషి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# మాచనపల్లిలో 10 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల కాపీల పంపిణీ

**జమ్మికుంట, సెప్టెంబర్05 (ప్రజాజ్యోతి) :**

జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను 10 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి రవీందర్ రావు, వేల్పుల ప్రశాంత్, గుర్రపు సంపత్ రెడ్డి, ముప్కి సదానందం, ఇటుకల సదానందం, వేల్పుల గణేష్, రంజిత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ పకడ్బందీగా పూర్తి చేయాలి

## 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎస్ఐఆర్ లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో
- రాజకీయ పార్టీలతో సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ -05(ప్రజాజ్యోతి)**

ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బీ ఎల్ ఏలతో నిర్వహించిన సమావేశానికి శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లు ఎందరు ఉన్నారని? నూతన ఓటర్లు ఎందరు దరఖాస్తు చేసుకున్నారో ఆరా తీశారు. మండలం మొత్తం 1,217 మంది నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద ఆయా ఓటర్లకు బూత్ లెవల్ అధికారి(బీ ఎల్ ఓ) ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకటి తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. తహసీల్దార్లు, బీఎల్ఓ సూపర్ వైజర్లు అన్ని గ్రామాల్లో . ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించాలని ఆదేశించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 06.09.2026 (ఆదివారం) అలాగే ఈ నెల 12.09.2026 (శనివారం), 13.09.2026 (ఆదివారం) లలో ఓటరు నమోదు ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటరు నమోదు అధికారుల (ఈఆర్ఓ/ ఏఈఆర్ఓ) కార్యాలయాల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలతో పాటు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా తమ క్లెయిమ్‌లు కూడా సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

### ప్రణాళిక ప్రకారం చదవాలి

విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వార్షిక పరీక్షలకు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని తెలిపారు. చదవడంతో పాటు రాయడం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రతి రోజూ తరగతికి హాజరు కావాలని, ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.సమావేశంలో ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ అబూ బాకర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఉపాధ్యాయులకు కలెక్టర్ శ్రీహర్ష చేతుల మీదుగా అవార్డులు

## - ధర్మారం మండలం నుంచి ఐదుగురికి అవార్డులు..- ఎంఈఓ పోతు ప్రభాకర్ హర్షం

**ధర్మారం, సెప్టెంబరు 5 (ప్రజా జ్యోతి):**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రకటించిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ధర్మారం మండలం నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు ఎంపిక కావడం పట్ల మండల విద్యాధికారి పోతు ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,జిల్లా విద్యాధికారి శారద చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ,పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించినందుకు వీరికి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయని తెలిపారు.ఎస్జీటీ విభాగంలో రచ్చపల్లి పాఠశాలకు చెందిన సముద్రాల సంపత్, అప్ విభాగంలో ఖిలావనపర్తి పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (గణితం) టి. స్వప్న,నంది మేడారం పాఠశాల స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్) వి.రజిత, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మల్లాపూర్‌కు చెందిన జూనియర్ లెక్చరర్ బి. సాగరిక, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ నంది మేడారానికి చెందిన పీజీటీ పి.మాధవి అవార్డులకు ఎంపికయ్యారని వివరించారు. ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి, పాఠశాలల ప్రగతికి కృషి చేస్తున్న వీరికి ఈ అవార్డులు దక్కడం ధర్మారం మండలానికి గర్వకారణమని ఎంఈఓ ప్రభాకర్ పేర్కొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఐదుగురికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



# పిల్లల మనసు తెలుసుకోవాలంటే స్నేహితుల్లా మెలగాలి

## - తల్లిదండ్రులకు చైల్డ్ సైకాలజిస్ట్ రజని వసుప్రధ సూచన

**ధర్మారం,సెప్టెంబరు5 (ప్రజా జ్యోతి):**

తల్లిదండ్రులు పిల్లలతో స్నేహితుల్లా మెలుగుతూ,వారి సమస్యలను తెలుసుకునేందుకు ప్రతిరోజూ కొంత సమయం కేటాయించాలని చైల్డ్ సైకాలజిస్ట్ రజని వసుప్రధ సూచించారు.రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మోటివేషనల్ అవగాహన తరగతిలో ఆమె తల్లిదండ్రులు, విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రజని వసుప్రధ మాట్లాడుతూ.. నేటి కాలంలో పిల్లలు ఎదుర్కొంటున్న భయాలు, ఒత్తిడి, మానసిక సమస్యలను తల్లిదండ్రులు సున్నితంగా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లలు తమకు సంబంధించిన ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో స్వేచ్ఛగా చెప్పేలా ప్రేమతో మాట్లాడాలని సూచించారు. పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత కనీసం 10 నిమిషాలు, రాత్రి పడుకునే ముందు మరో 10 నిమిషాలు పిల్లలతో ప్రేమగా మాట్లాడాలని తెలిపారు.'ఈ రోజు పాఠశాలలో టీచర్ ఏం చెప్పారు? ఏం జరిగింది?" అని పిల్లలను ఆప్యాయంగా అడిగితే వారి ఇష్టాలు, బాధలు,సమస్యలు తల్లిదండ్రులకు తెలుస్తాయని వివరించారు. పిల్లలు సెల్‌ఫోన్‌కు ఎక్కువగా అలవాటు పడటం వల్ల కలిగే దుష్ప్రభావాలను కూడా ఆమె వివరించారు.తల్లిదండ్రులే పిల్లలతో ఎక్కువ సమయం గడపడం, వారితో కలిసి ఆడుకోవడం అలవాటు చేసుకోవాలని



సూచించారు.అదేవిధంగా జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంలో తల్లిదండ్రులే పిల్లలకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. 21 రోజుల పాటు ఒక పనిని నిర్ణీత సమయానికి క్రమం తప్పకుండా చేస్తే అది అలవాటుగా మారుతుందని, పిల్లలు కేవలం గమ్యాన్ని నిర్దేశించుకోవడం కాకుండా దాన్ని సాధించేందుకు సరైన ప్రణాళికతో నిరంతరం కృషి చేయాలని సూచించారు.అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వంశీ మోహనాచార్యులు, ఉపాధ్యాయులు లక్ష్మణ్, సౌమ్య,కాట నర్సయ్య పాల్గొన్నారు.

# దుమాల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని దోమల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం ఘనంగా సత్కరించడం జరిగింది. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని నాయకుల అడుగుజాడల్లో నడిచి పాఠశాలకు మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు సర్వేపల్లి రాధాకృష్ణ మన దేశ రెండవ రాష్ట్రపతిగా గొప్ప వ్యక్తిత్వం గల ఉపాధ్యాయులుగా మన దేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.. అలాంటి మహనీయులను తలుచుకుంటూ ఇలా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావికాడి రామచంద్రం తెలపడం జరిగింది మా ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.అరుణ ఎస్.కే. మౌలానా., సతీష్., ఆంజనేయులు సుస్మిత, విమల, స్వప్న గార్లు., గ్రామ పాలక వర్గం.. గ్రామ పెద్దలు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ శ్రేణుల 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు

**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి )**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, హుజురాబాద్ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.భారీ కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి కార్యకర్తలు నృత్యాలతో సంబరాలు చేసుకున్నారు. అనంతరం పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల్లో 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, 15 లక్షల కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పింఛన్లు, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. 70 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. ప్రజల్లోకి రాని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శిస్తూ, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# పారమిత విద్యాసంస్థల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్,సెప్టెంబర్ 5(ప్రజాజ్యోతి)**

స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆద్యంతం ఆకట్టుకున్న ఈ కార్యక్రమాన్ని పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ విన్యాసాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాల్గొని ఉపాధ్యాయుల పాత్రను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని అన్నారు. దేశ భవిష్యత్తును మార్చగలిగే శక్తి ఉపాధ్యాయులకే ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్నందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలని, తమ కర్తవ్యాన్ని గుర్తించి దానికి అనుగుణంగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయంగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యత, విలువలను వివరించారు.అనంతరం డాక్టర్ ఇ. ప్రసాదరావు దేశవ్యాప్తంగా సేవలందిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులందరికీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్‌రావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, శ్రీకర్, బాలాజీ, ప్రశాంత్, కవితాప్రసాద్, శర్మిష్ఠతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు చేసిందేంటి?

### - మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

బండి సంజయ్ ని విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని కరీంనగర్‌లో 'యువ సమర భేరీ' కార్యక్రమం పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయిందని , పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యువత సమస్యలు గుర్తుకురాని కేటీఆర్‌కు, అధికారం కోల్పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' పేరుతో యువత గుర్తుకు వచ్చారా అనికరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్‌పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బండి సంజయ్ గురించి మాట్లాడే ముందు కేటీఆర్ తన రాజకీయ చరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలని హితవు పలికారు. కార్యకర్త స్థాయి నుంచి ప్రజల మధ్య నిరంతరం పోరాడుతూ ఎంపీగా, కేంద్ర మంత్రిగా ఎదిగిన నాయకుడు బండి సంజయ్ అయితే, కేటీఆర్ మాత్రం కుటుంబ రాజకీయ వారసత్వంతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి అని విమర్శించారు. "ఒకరు ప్రజల మధ్య నుంచి ఎదిగిన జననేత అయితే.. మరొకరు కుటుంబ వారసత్వంతో రాజకీయాల్లోకి వచ్చిన వారసుడు" అని ఆయన ఎద్దేవా చేశారు. కరీంనగర్ ప్రజలు ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో, ఎవరు ఎన్నికల సమయంలో వచ్చి రాజకీయ డైలాగులు చెబుతున్నారో స్పష్టంగా గమనిస్తున్నారన్నారు..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఇచ్చిన హామీలు, చేసిన అన్యాయాలను కేటీఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇంటర్ విద్యార్థుల సమస్యలు, ఆత్మహత్యలపై అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వ తీవ్ర విమర్శలకు గురైన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. యువకులకు ప్రతి నెల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసి, వారి జీవితాలతో చెలగాట మాడారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో ఉద్యోగ నియామకాలు, పోటీ పరీక్షలు, పేపర్ లీకేజీల వ్యవహారాలతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 317 జీవో కారణంగా ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదుర్కొన్న ఇబ్బందులకు అప్పటి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణ విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం తోనే యువత భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందని ఆయన ఆరోపించారు.పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు యువత ను పట్టించుకోని కేటీఆర్ అధికారం పోయిన తర్వాతే 'యువ సమర భేరీ' తో మళ్లీ రాజకీయ డ్రామాలు మొదలుపెట్టారని " ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ చేసిన కృషి , కేంద్రం నుంచి తీసుకొచ్చిన నిధులు ప్రజలకు తెలుసన్నారు. శాతవాహన యూనివర్సిటీకి 12బీ హోదా, ఎస్ఆర్ఆర్ కళాశాలకు అటానమస్ హోదా సాధించడంలో బండి సంజయ్ కృషి కీలకమని తెలిపారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి, నగరంలోని మౌలిక వసతుల కల్పనకు కేంద్ర నిధులు అందేలా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.సిరిసిల్ల అభివృద్ధికి కేటీఆర్ తెచ్చిన నిధులెన్ని? ఆయన ప్రశ్నించారు.కరీంనగర్ అభివృద్ధిపై మాట్లాడుతున్న కేటీఆర్.. ముందుగా తాను ప్రాతినిధ్యం వహించిన సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతమేరకు నిధులు తీసుకొచ్చారో ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్.. సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి నయాపైసా తెచ్చినవా?" అని ఆయన నిలదీశారు. కేసీఆర్, బోయినపల్లి వినోద్ కుమార్ లాంటి వారు ఎంపీలుగా ఉన్నప్పుడు కరీంనగర్‌కు ఏవిధమైన నిధులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఎన్ని సభలు పెట్టినా, ఎంత పెద్ద రాజకీయ నినాదాలు చేసినా యువతను మోసం చేసిన బీఆర్ఎస్ చరిత్రను కరీంనగర్ ప్రజలు మరిచిపోరన్నారు.. కేటీఆర్ రాజకీయ విమర్శలు మాని, పదేళ్ల పాలనలో ప్రజలకు యువతకు జరిగిన అన్యాయాలపై ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ అభివృద్ధికి ఎవరు కృషి చేస్తున్నారో, రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరు వస్తున్నారో ప్రజలు ఇప్పటికే స్పష్టంగా అర్థమైందని మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, భూపతి రవీందర్, మేకల వెంకటేష్, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, ఎన్నం ప్రకాష్, గాజ శివరాం, కర్రే అనిల్, పొన్నం మొండయ్య, కొలిపాక శ్రీనివాస్, సాధినేని మునిందర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం

**ధర్మారం,సెప్టెంబరు5 (ప్రజా జ్యోతి):**



విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో, సమాజానికి మంచి పౌరులను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో మహోన్నతమైనదని పత్తిపాక సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ అన్నారు. ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ శ్రావణి హరీష్ మాట్లాడుతూ "గురువు లేని విద్య లేదు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్ నిర్మాణానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయం" అని అన్నారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలు కీలకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్, వార్డు సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

**నర్సింగాపూర్ గ్రామంలో**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సురకంటి ప్రభాకర్ రెడ్డిని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. శ్రీదేవి శాలువాతో



ఘనంగా సన్మానించారు.ఘనంగా సన్మానించారు.గత 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ విశిష్ట సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయిని అనుమల్ల శారద, ఉపాధ్యాయులు కే. మల్లయ్య,విద్యా వాలంటీర్లు చెక్కపల్లి అరుణశ్రీ, నాగెల్లి సౌజన్య, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య, రెచవేణి మహేష్ పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి.. సంక్షేమానికి పెద్దపల్లి

## - ఎమ్మెల్యేగా విజయరమణారావు ఎన్నికైన నాటి నుంచి పనుల పరంపర
## - పట్టణాల నుంచి పల్లెల వరకు.. అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి
## - రహదారులు.. బ్రిడ్జిలు.. విద్య.. వైద్యం.. వ్యవసాయం.. సంక్షేమానికి ప్రాధాన్యం
## - పూర్తయినవి కొన్ని.. నిర్మాణంలో మరికొన్ని.. మంజూరు, శంకుస్థాపన దశలో ఇంకొన్ని
## - ప్రభుత్వ విప్ హోదాతో పెరిగిన బాధ్యత.. సీఎంతో సన్నిహిత సంబంధాలతో మరిన్ని నిధులు

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి):**

ఎమ్మెల్యేగా చింతకుంట విజయరమణారావు ఎన్నికైన నాటి నుంచి పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జాబితా క్రమంగా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, రహదారులు, వంతెనలు, ప్రభుత్వ భవనాలు, పోలీస్, న్యాయశాఖ, క్రీడలు, ఆలయాలు, పారిశుద్ధ్యం, పేదల సంక్షేమం వంటి అనేక అంశాలపై పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కొన్ని పనులు పూర్తై ప్రజలకు అందుబాటులోకి రాగా.. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. మరికొన్ని పనులు నిధుల మంజూరు, శంకుస్థాపన, టెండర్ల దశలో ఉన్నాయి.ఎమ్మెల్యేగా నియోజకవర్గ అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు నిధుల మంజూరుకు కృషి చేస్తున్న విజయరమణారావుకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా అదనపు బాధ్యతలు దక్కాయి. ప్రభుత్వ విప్ హోదాకు మంత్రి స్థాయి హోదా కల్పించడంతో బాధ్యత మరింత పెరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉండటం కూడా నియోజకవర్గ అభివృద్ధి ప్రతిపాదనలను ప్రభుత్వ స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అనుకూల అంశంగా భావిస్తున్నారు. దీంతో రాబోయే కాలంలో పెద్దపల్లి నియోజకవర్గానికి మరిన్ని నిధులు, కొత్త ప్రాజెక్టులు వచ్చే అవకాశాలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

### బైపాస్‌తో పెద్దపల్లికి ఊరట

పెద్దపల్లి పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారంగా బైపాస్ రోడ్డు నిర్మాణం కీలకంగా మారింది. పట్టణం మీదుగా భారీ వాహనాల రాకపోకలను తగ్గించి, ప్రధాన పట్టణ రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేలా బైపాస్ పనులు కొనసాగుతున్నాయి. ఈ రహదారి పూర్తయితే పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి మరో కీలక మౌలిక వసతిగా మారనుంది.బైపాస్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే పలుమార్లు పరిశీలిస్తూ భూసేకరణ, నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రాంతంలో కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తైనట్లు కూడా వార్తలు వెలువడ్డాయి.ఇదే సమయంలో సుల్తానాబాద్ పట్టణానికి కూడా బైపాస్ రహదారి అవసరం ఉందనే ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీ, వ్యాపార విస్తరణ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బైపాస్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### రహదారులకు భారీ ప్రాధాన్యం

నియోజకవర్గ అభివృద్ధిలో రహదారులకు ప్రత్యేక ప్రాధాన్యం లభిస్తోంది. గ్రామాలను మండల కేంద్రాలతో, మండల కేంద్రాలను జిల్లా కేంద్రంతో అనుసంధానించే ప్రధాన మార్గాల అభివృద్ధితో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణంపైనా దృష్టి సారించారు.ఇటీవల సుమారు  కోట్లకు పైగా విలువైన రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గర్రెపల్లిపెగడపల్లి, సుల్తానాబాద్‌పెద్దపూర్, సుల్తానాబాద్‌కాల్వశ్రీరాంపూర్, గంగారంపందిళ్ల, మేడారంజూలపల్లి తదితర మార్గాల్లో రహదారి పనులు చేపడుతున్నారు. గర్రెపల్లిలో హెచ్‌ఏఎం, నాన్‌ప్లాన్ రహదారి పనులకు శంకుస్థాపన జరిగింది.జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రాల్లో నాలుగు లేన్ల రహదారులు, సెంట్రల్ లైటింగ్ వంటి పనులు చేపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు.పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి గతంలో రూ.62.23 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. యూఐడీఎఫ్ ద్వారా మంజూరైన ఈ నిధులతో ఎనిమిది ప్యాకేజీల్లో పనులు చేపట్టనున్నట్లు అప్పట్లో తెలిపారు.

### వంతెనలతో రాకపోకలకు భరోసా

వర్షాకాలంలో వాగులు, మానేరు నదీ పరివాహక ప్రాంతాల్లో రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేలా వంతెనల నిర్మాణంపై దృష్టి సారించారు.కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మద్దెలవాగుపై హైలెవల్ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. రూప్‌నారాయణపేట వద్ద మానేరు వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. హుస్సేన్‌మియా వాగుపై వంతెన నిర్మాణానికి కూడా చర్యలు కొనసాగుతున్నాయి.వంతెనలు పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోవడం, విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంది.

### ఆర్టీసీ డిపో.. చిరకాల కలకు రూపం

పెద్దపల్లి ప్రజల చిరకాల కోరికల్లో ఒకటైన ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయి. బస్టాండ్ సమీపంలోని స్థలాన్ని ఇందుకోసం కేటాయించడంతో డిపో నిర్మాణానికి మార్గం సుగమమైంది.డిపో అందుబాటులోకి వస్తే పెద్దపల్లి నుంచి వివిధ ప్రాంతాలకు బస్సు సర్వీసులు పెరిగే అవకాశం ఉంది. స్థానికంగా బస్సుల నిర్వహణ, రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతోపాటు ప్రయాణికులకు కూడా ప్రయోజనం కలగనుంది.



### ప్రభుత్వ భవనాలకు కొత్త రూపం

ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే కార్యాలయాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంపైనా దృష్టి పెట్టారు. జిల్లా గ్రంథాలయం, మహిళా స్వశక్తి భవనం, జడ్పీ భవనం, తహసీల్దార్ కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ శాఖల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు అందుబాటులోకి వస్తే ఉద్యోగులు, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కలగనున్నాయి.



### పోలీస్.. న్యాయశాఖకు వసతులు

ఎలిగేడు, పెద్దపల్లి రూరల్, మహిళా, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లకు మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టారు. ఎలిగేడు మండలంలో పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణం కూడా చేపడుతున్నారు.పెద్దపల్లిలో జిల్లా కోర్టు భవన సముదాయ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో న్యాయ సేవలకు అవసరమైన మౌలిక వసతులు మరింత మెరుగుపడే అవకాశం ఏర్పడింది.

### విద్యకు కొత్త బాట

విద్యారంగంలో ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కీలకంగా మారింది. ఆధునిక వసతులతో కూడిన పాఠశాల సముదాయాన్ని ఏర్పాటు చేసే దిశగా పనులు కొనసాగుతున్నాయి. జిల్లా అధికారులు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచిస్తున్నారు.దీనితోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ప్రయోగశాలలు వంటి సదుపాయాల కల్పనకు చర్యలు చేపడుతున్నారు.సుల్తానాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయి. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతోపాటు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనులు సాగుతున్నాయి.

### వైద్య రంగంలో విస్తరణ

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు అప్‌గ్రేడ్ చేసేందుకు నిధులు మంజూరై పనులు కొనసాగుతున్నాయి. ఆసుపత్రి భవనం, వైద్య పరికరాలు, రోగులకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపడితే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య సేవలు మరింత విస్తరించే అవకాశం ఉంది.గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఆరోగ్య శిబిరాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, దోమల నివారణకు ఫాగింగ్ వంటి చర్యలు కూడా కొనసాగుతున్నాయి.

### రైతుకు అండగా.. వ్యవసాయానికి కొత్త దిశ

నియోజకవర్గ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకం కావడంతో రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, సన్నధాన్యానికి బోనస్, ఎరువులు, విత్తనాల సరఫరా వంటి అంశాల్లో రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయి.పంట మార్పిడి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# గీర్వాణి విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**చొప్పదండి, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో ప్రిన్సిపాల్ కె.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని, విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని, విద్యార్థి తన జీవితంలో ఏమి సాధించాలో, ఎలా ముందుకు సాగాలో మార్గదర్శకంగా ఉపాధ్యాయులు ఉంటారని వివరించారు. తదుపరి విద్యార్థిని విద్యార్థులందరూ ఉపాధ్యాయులందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగా మాస్టర్ సత్తినేని శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వార్డెన్ సత్యనారాయణ . ను సన్మానించిన విద్యార్థులు.

**కారువ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. ఎస్సీ బాలుర వసతిగృహం వార్డెన్ సత్యనారాయణ ను. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా .శనివారం రోజున విద్యార్థులు. ఫ్యాల్వలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో. విద్యార్థులు వసతిగృహం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జమ్మికుంట,సెప్టెంబర్05 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రాథమిక పాఠశాల నాగంపేట ప్రధానోపాధ్యాయులు పి. ప్రవీణ, పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల తనుగుల ప్రధానోపాధ్యాయులు కే. అంజన్న ప్రసాద్‌లను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కలెక్టర్ ఆడిటోరియంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు, ఎస్ టి యు మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులతో పాటు దబ్బెట రవీందర్, ఎం. నాగరాజు, ఎం.డి. రాజా పాషా, ఎల్. తిరుపతి, కుర్ర సమ్మయ్య, ఏ. తిరుపతి పాల్గొన్నారు.




# విద్యార్థులకు యూనిఫామ్, షూస్ పంపిణీ

**ధర్మారం,సెప్టెంబర్5( ప్రజా జ్యోతి):**

దొంగతుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ కొడారి మంగ పాఠశాల యూనిఫామ్,షూస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తమ్మడవేణి రాజయ్య, మాజీ ఎంపీపీ కొడారి హన్మయ్య, ఉపాధ్యాయులు ఎం. రాములు,చి. శిల్ప, ఎస్. మురళీకృష్ణ,బి. వినోద, వార్డు సభ్యులు ఆలువాల భాగ్య, రాజేశం, కొమ్మ శ్రావణి,పరమేష్ పాల్గొన్నారు.



# ఎస్ సి సెల్ అధ్యక్షునిగా ఎలుక రాజు నియామకం

## నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే

**తిమ్మాపూర్,సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన ఎలుక రాజును తిమ్మాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమించగ నియామక పత్రాన్ని శనివారం ఎల్ఎండి కాలనీలోని ప్రజా భవన్ లో మానకొండూరు శాసనసభ్యులు సత్యనారాయణ రాజుకు అందజేశారు నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే సత్యనారాయణ అలాగే జిల్లా అధ్యక్షులు కొరివి అరుణ్ కు కృతజ్ఞతలు తెలియజేసారు ఈ సందర్భంగా ఎలుక రాజు మాట్లాడుతూ తనవంతు కృషి చేస్తానని తెలిపాడు.



# కల్వర్టు నిర్మాణపనులు వెంటనే చేపట్టాలి సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ

**తిమ్మాపూర్, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి) :-**

గునుకుల కొండాపూర్ గ్రామం నుండి గన్నేరువరం మండలానికి వెళ్లేదారి ఎల్లమ్మ గుడి సమీపంలో పర్రే కాలువ మీద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు.గన్నేరువరం వెళ్లే దారిలో గుంతల మయమై రాకపోకలకు ఇబ్బందికరంగా మారి రోడ్డుపై మొరం పోయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళమని తెలిపారు. వినాయక చవితి ఉన్నందున రోడ్ల మరమ్మత్తును త్వరలో పూర్తి చేయాలని గ్రామ పంచాయతీలకు నేరుగా మొరం పోయించుకోవడానికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామంలో ఉన్న వాడవాడలు అదేవిధంగా కల్వర్టు నిర్మాణం చేపట్టి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నాం ప్రస్తుతానికి మొరం పోయించి ఆ కల్వర్టు పైన ఉన్నటువంటి గుంతలను పూడ్చి ప్రమాదకరంగా ఉన్న వాటిని నిధులు కేటాయించాలని పాలకవర్గం కోరుతుంది ఆర్ అండ్ బి రోడ్డు అదే విధంగా జిల్లా పరిషత్ రెండిటి నుండి ఏదో ఒక గ్రాంట్ నుండి నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. వినాయకులను తీసుకుపోవడానికి చాలా రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయని వెంటనే గుర్తించి వాటికి మరమ్మతులు చేపట్టాలని మండల అధికారులు నిధులు కేటాయించి సర్పంచులను ఆదుకోవాలని కోరుతున్నాం అని పేర్కొన్నారు.



# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## - ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

**కొత్తపల్లి / సెప్టెంబర్ 5 ,(ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తీవ్రంగా విఫలం అయ్యిందని ఏ ఐ ఎస్ బి రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని పోస్టులు మాత్రమే నియామకం చేసి నియామక పత్రాలు అందజేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది అని దుయ్యబట్టారు. ఇప్పటికీ కూడా సరైన విధంగా పూర్తిస్థాయి నోటిఫికేషన్లు రాక నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో నిరాశ జనకంగా ఉన్నారని అన్నారు. తక్షణమే రాష్ట్రంలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం చేస్తామని అనేక హామీలు ఇచ్చి నేడు నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు మెట్టు రాకేష్, లక్ష్మీ నారాయణ,సతీష్,రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# బేతిగల్‌లో ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాల చోరీ

**వీణవంక, సెప్టెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన కోక్కిరాల సంపత్‌రావు, తండ్రి తిరుపతిరావు సెప్టెంబర్ 3న ఉదయం సుమారు 8 గంటలకు ఇంటికి తాళం వేసి ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. సెప్టెంబర్ 4న ఇంటి పక్కన నివసించే వారు ఫోన్ చేసి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని సమాచారం అందించారు.దీంతో హుటాహుటిన ఇంటికి చేరుకున్న సంపత్‌రావు పరిశీలించగా, గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించినట్లు గుర్తించారు. ఇంట్లో ఉన్న అర్ధ తులం బంగారు కమ్మలు, రెండు వెండి పల్లాలు, రెండు వెండి మొలతాడులు చోరీకి గురైనట్లు తెలిపారు.ఈ ఘటనపై సంపత్‌రావు సెప్టెంబర్ 5న వీణవంక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన అనంతరం ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీకి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# పోలింగ్ స్టేషన్ను పరిశీలించిన తహసిల్దార్ రాపల్లి రాముడు

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. పోలింగ్ స్టేషన్ను .తహసిల్దార్ రాపల్లి రాముడు సర్ సర్వేలో భాగంగా.శనివారం రోజున పరిశీలించారు. అర్హత కలిగిన వారందరికీ ఓటు హక్కు వచ్చే విధంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. ఆర్ఐ వినోద్. సర్పంచ్ బంగారి రమేష్ .బిఎల్వోలు. జనగామ అన్వేష్. స్వరూప. పులి రజిత.తదితరులు పాల్గొన్నారు.



# గంభీరావుపేటమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు





**గంభీరావుపేట సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం, చీటీ ఉమేష్ రావు, గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల తిరుపతి గౌడ్ ల తో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వానికి 1000 రోజుల పూర్తయిన సందర్భంగా ఇచ్చిన హామీలతో పాటు చెప్పని పథకాలను కూడా ప్రజలకుఅందించామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాలు ఇంటికో ఉద్యోగం దళిత బంధు ఎన్నో రకాలైన హామీలు ఇచ్చి అబద్ధాలు ఆడడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయిన ఇంటిలోకి గృహప్రవేశం చేసినట్టుగా లోటు బడ్జెట్ గా ఉన్న ప్రభుత్వాన్ని అత్యంత చాకచక్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుపుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు పరుస్తూనే రైతులను మహిళలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు రైతు భరోసా సన్నవడ్లకు బోనస్ రైతులకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు రేషన్ కార్డులను ఇస్తామని చెప్పలేదని సన్న బియ్యాన్ని కూడా ఇస్తామని చెప్పలేదని అయినప్పటికీ పేద ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల రాజ్వీర్, మాజీ సర్పంచ్ గాండ్ల బాల లక్ష్మి, అక్క పెల్లి లతా బాలయ్య, రేణుక, మూతి లత, కోమటి భాగ్య, గ్యాద శ్రీజ ,బంగ్లా రాజు గౌడ్, యువజన నాయకులు గుర్రం రాజు గౌడ్, దేశెట్టి రాజశేఖర్, ఎల్ల బాలకృష్ణ, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, గౌరీ శంకర్, తాహిర్, శంకర్, దమ్మగారి శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి, ఎడబోయిన ప్రభాకర్, పిట్ల వెంకటి, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చట్టపరిధి దాటితే చర్యలు తప్పవు

## - రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ లో మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి

**మంథని, సెప్టెంబర్ 05 (ప్రజాజ్యోతి):**

చట్టపరిధి దాటితే చర్యలు తప్పవని మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బుద్దె స్వామి హెచ్చరించారు.ఈనెల 14 నుంచి వినాయక చవితి సందర్భంగా ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు / హిస్టరీ షీటర్లకు శనివారం మంథని పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. వినాయక చవితిపండుగ సందర్భంగా నేరాలు, విరోధాలు, బలవంతపు చందా వసూళ్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులు ఏర్పరచడం వంటి పనులు చేయవద్దని కఠినంగా హెచ్చరించారు. స్టేషన్ పరిధి విడిచి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద సమాచారం వెంటనే తెలుపాలని, ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పండుగ బందోబస్తు నిమిత్తం బీట్ చెకింగ్, నైట్ రౌండ్స్, ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే మంథని పోలీసులను సంప్రదించాలని కోరారు. మంథని సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# విద్యార్థులు, యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

## - హామీల అమలుపై యువతే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి:

## - మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5 ప్రజా జ్యోతి;**

ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేసిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోరుబాట' కార్యక్రమంలో భాగంగా శనివారం పెద్దపల్లి పట్టణంలో విద్యార్థులు, యువతతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రతి ఏడాది ఉద్యోగ నియామక క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిందన్నారు. సెప్టెంబర్ 17న ఉద్యోగ నియామక క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి ఆ హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం లేదా నెలకు రూ. 4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో వయోపరిమితి సడలింపులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందే ప్రైవేటు సంస్థల్లో తెలంగాణ యువతకు ప్రాధాన్యత వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పాకెట్ మనీ పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్.. ఆ హామీని అమలు చేయకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. అలాగే 18 ఏళ్లు పైబడిన చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ అందిస్తామని ఇచ్చిన హామీని కూడా ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకోవడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత తమకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీల హామీల అమలు కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాసరి ప్రశాంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్, తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి సందీప్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్‌గౌడ్, నాయకులు సుర శ్యామ్, మార్కు లక్ష్మణ్, ఐ.రెడ్డి వెంకట్‌రెడ్డి, రామ్‌రెడ్డి, బోయిని రాజమల్లు, యువజన అధ్యక్షుడు మేడగోన శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు.

# రెండోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన గాజనవేన సదయ్యకు ఘన సన్మానం

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన.గా జన వేణ సదయ్య రెండోసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈయనను మీర్జంపేట్ పోచాల శైలజ సదానందం గౌడ్. పెద్ద రాతుపల్లి సర్పంచ్ రావిశెట్టి లత సారయ్య. ఉప సర్పంచ్ స్వామి .కాంగ్రెస్ పార్టీ నాయకులు కెక్కర్ల తిరుపతి. ఉయ్యాల శ్రీధర్. బొడ్డుపల్లి మల్లేష్. బొడ్డుపల్లి సాయికుమార్. సిరికొండ చంటి. తదితరులు ఉన్నారు.



# డి ఎల్ పి ఓ విచారణ

**చిగురుమామిడి /సెప్టెంబర్ 05, ప్రజా జ్యోతి,**

చిగురుమామిడి మండలం ఇందుర్తి ఉప సర్పంచ్ చింతపూల అనిల్ , మరియు వార్డు సభ్యులు తిరుపతి, కిరణ్, అనిల్, లావణ్య, విజయ లు ఆగస్టు 24 న కరీంనగర్ ప్రజావాణిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పై తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం జారీ చేశారని ఫిర్యాదు చేయగా, శనివారం డి ఎల్ పి ఓ హరి కిషన్, ఇందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇందుర్తి గ్రామానికి చెందిన షేక్ జహాబి ,భర్త షర్ఫుద్దీన్, కుమారుడు మగ్బుల్ పాష తన తల్లి మరణ ధ్రువీకరణ పత్రం కొరకు అర్జీ పెట్టుకోవడం జరిగిందని. మరియు నోటరీ (అఫిడవిట్) కూడా సమర్పించగా, దాని ఆధారంగా పంచాయతీ కార్యదర్శి మరణ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేశారని, డి ఎల్ పి ఓ తెలిపారు. గత గ్రామపంచాయతీ కార్యదర్శులు జనన, మరణ రిజిస్టర్లు లొ నమోదు చేయకపోవడం తో,షేక్ జహాబి మరణ ధ్రువీకరణ కూడా గత అధికారులు నమోదు చేయకపోవడంతో,నోటరీ (అఫిడవిట్) ఆధారంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి మరణ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేశారని డి ఎల్ పి ఓ తెలిపారు. ఈ నివేదిక జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపుల నరేందర్, ఎంపీఓ లు కిరణ్, రాజశేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ అనిల్ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.





# చికిత్స పొందుతున్న బాలుని. పరామర్శించిన మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .పెగడపల్లి గ్రామంలో. శుక్రవారం రోజున కృష్ణాష్టమి సందర్భంగా. ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న బాలుడు .కింద పడి గాయాల పాలయ్యాడు. గాయాల పాలైన బాలుడిని కుటుంబీకులు. చికిత్స నిమిత్తం పెద్దపెల్లి ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతున్న బాలుడిని .మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. శుక్రవారం రోజున ఆసుపత్రి వెల్లి పరామర్శించాడు. సంబంధిత డాక్టర్ తో మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈయన వెంట సర్పంచ్ అరెల్లి రమేష్ .ఉపసర్పంచ్ పత్తి శ్రీనివాస్ .తదితరులు ఉన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న 'గంగుల రణధీర్'

**కోరుట్ల, సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి**

కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న గంగుల రణధీర్ సేవలను గుర్తించి, విద్యాధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుకు ఎంపిక చేశారు. గత 24 సంవత్సరాల సర్వీస్ కాలంలో అయన విద్యారంగంలో వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలందించినందులకు గాను ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజగౌడ్, జిల్లా విద్యాధారి కె.రాము గంగుల రణధీర్ ను జిల్లా ఉత్తమ అవార్డుతో సత్కరించారు. గంగుల రణధీర్ గతంలో కోరుట్ల మండలంలోని ఎంపీపీఎస్ అల్లమయ్యగుట్ట, ఎంపీపీఎస్ సర్పరాజ్ పూర్, ప్రస్తుతం ఎంపీపీఎస్ మాదాపూర్ కాలనీ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించి, విద్యారుల ఎన్రోల్మెంట్ ను గణనీయంగా పెంచి, సర్కారు బడులకు జీవం పోశారు. పాఠశాలల్లో విద్యార్థులకు వినూత్న పద్ధతుల్లో సులభంగా అర్థమయ్యేలా విషయాలవారి ప్లేవే మెథడ్ లో నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేశారు. అలాగే జిల్లా, మండల రిసోర్స్ పర్సన్ గా, రీడ్, క్లిప్, క్లాప్స్, వర్క్ ఎక్స్పీరియన్స్, విద్యా వాలంటీర్, క్యూఐపీ, ఎల్ ఈపి, సీసీఈ, స్నేహ బాల, ఎఫ్ఎల్ఎన్, ఎఫ్ఎల్ఎస్ వంటి ఎన్నో శిక్షణలు ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా గంగుల రణధీర్ మాట్లాడుతూ..ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని, అవార్డు స్వీకరణతో తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. తన సేవలను గుర్తించిన జిల్లా, మండల విద్యాధికారులకు, ఉపాధ్యాయ సంఘ బాధ్యులకు, ఉపాధ్యాయులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఎండపల్లి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేడు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం,అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి,

**ఎండపల్లి, సెప్టెంబరు 5, ప్రజా జ్యోతి**

ప్రత్యేక సమగ్ర సవరణ2026 (సర్-2026)లో భాగంగా ఆదివారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి బి.ఎస్. లత ఈ మేరకు వివరాలు వెల్లడించారనీ,అర్హత తేదీగా రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాలను ఆయా పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించుకోవచ్చని ,అలాగే కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫారం6, పేర్ల తొలగింపుపై అభ్యంతరాలకు ఫారం7, పేరు, చిరునామా తదితర వివరాల సవరణకు ఫారం8 ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని ఈ సందర్భంగా ఎండపల్లి మండల రెవెన్యూ అధికారులు అంతర్జాల సమూహ వేదికగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓలు) పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని ,బూత్ స్థాయి ఏజెంట్లతో కలిసి ముసాయిదా జాబితాలను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన దరఖాస్తులను సమర్పించాలని అధికారులు సూచించారు.

Telangana
SIR
SPECIAL INTENSIVE REVISION
2026

# కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## - ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారిన పదో తరగతి విద్యార్థులు

## - గురువుల బాధ్యతను స్వయంగా తెలుసుకున్న విద్యార్థులు

## - బోధన, బోధనేతర సిబ్బందికి ఘన సన్మానం













**కోరుట్ల, సెప్టెంబర్ 5 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి వివిధ తరగతులకు బోధించారు. ఉపాధ్యాయులుగా తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించడం ద్వారా గురువుల బాధ్యతలను స్వయంగా అనుభవించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలను అందిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రతిరోజూ ఎంత కష్టపడుతున్నారో ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్నామని విద్యార్థులు తెలిపారు.




**విద్యార్థులు లక్ష్య సాధన దిశగా ఎదగాలి**

ఈ సందర్భంగా కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదివి తన లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, గురువులకు, తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

**- రాధాకృష్ణన్ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం**

పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం.ఏ. బారీ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5న జన్మించి గొప్ప విద్యావేత్తగా ఎదిగారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తితో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన తన అసాధారణ ప్రతిభతో దేశ అత్యున్నత పదవైన భారత రాష్ట్రపతి పదవిని చేపట్టి దేశానికి విశేష సేవలందించారని పేర్కొన్నారు. తన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ఆయన సూచించడం ద్వారా ఉపాధ్యాయ వృత్తికి ఎనలేని గౌరవాన్ని తీసుకువచ్చారని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ముందుకు సాగుతూ, ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీ ఎం.ఏ. బారీ, ప్రిన్సిపల్ శ్రీమతి సెలెన్ బారీ, చైర్మన్ శ్రీ ఎం.ఏ. హాది పాల్గొన్నారు.



# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**కొడిమ్యాల, సెప్టెంబర్ 5,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని టీచర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అధ్యాపకుడిగా, ప్రొఫెసర్‌గా, వైస్‌చాన్స్‌లర్‌గా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా వివిధ పదవులు చేపట్టి దేశానికి సేవలందించిన ఆయన జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బండ్ల భాస్కర్, అధ్యాపకులు చెలిమల జయపాల్‌రెడ్డి, నాంపల్లి, ప్రమోద్‌కుమార్, బాలకృష్ణారెడ్డి, అనిల్, తిరుపతి, నర్సయ్య, శ్యాంకుమార్‌తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి**

కోరుట్ల మండలం సంగెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు శనివారం పరామర్శించారు. ముందుగా కోరుట్ల ఆర్ఐ రాజేందర్ రావు తల్లి ఇటీవల మృతి చెందడంతో సంగెం గ్రామంలోని రాజేందర్ రావు నివాసానికి వెళ్లిన జువ్వాడి నర్సింగరావు, రాజేందర్ రావు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ముంజ రాజం బాబాయి (చిన్న బాపు) ముంజ గంగారాం ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి ముంజ రాజం, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, నాయకులు రాంచందర్ రావు, కర్ణాకర్ రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది

## ... గురు దేవో భవ ....!

**రాయికల్, సెప్టెంబర్ 05 (ప్రజా జ్యోతి)**

దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందని ఆ భవిష్యత్తు ఉపాధ్యాయుల మీద ఆధారపడి ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. శనివారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు గాజేంగి రాజేశం, బెజ్జంకి హరికృష్ణ లను సాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది గురువులేనని అలాంటి ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే పాఠాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేస్తాయన్నారు. తల్లిదండ్రుల కన్న ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతోనే విద్యార్థులు భవిష్యత్తులో సరైన మార్గాన్ని ఎంచుకుంటారన్నారు. ఉపాధ్యాయులు గ్రామంలోని బాలబాలికలకు విద్య అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, ఆడెపు రామ్ ప్రసాద్, పారి పెల్లి శివ ప్రసాద్, పులి రమేష్, సత్యనారాయణ, గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 56 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత




**కొడిమ్యాల,సెప్టెంబర్ 5,(ప్రజాజ్యోతి):**

అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యంపై అధికారులు మెరుపుదాడులు నిర్వహించారు. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ శివారులోని ఇటుక బట్టీల వద్ద టాస్క్‌ఫోర్స్, సివిల్ సప్లై, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 56 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పూడూరుకు చెందిన వారణాసి ప్రభాకర్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినట్లు గుర్తించారు. మల్యాల పౌరసరఫరాల శాఖ నాయబ్ తహసీల్దార్ గుమ్ముల సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గురువులకు పూర్వ విద్యార్థుల అపూర్వ సన్మానం

**కొడిమ్యాల,సెప్టెంబర్ 5,(ప్రజాజ్యోతి):**



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలం పూడూర్ గ్రామంలోని వివేకానంద సెకండరీ పాఠశాలకు చెందిన 19992000 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ కాట్నపల్లి లక్ష్మణ్ దంపతులు, తెలుగు ఉపాధ్యాయుడు చెలిమల భాస్కరాచార్యులను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఉన్న మరో ఉపాధ్యాయుడు ఐలయ్యను ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కాట్నపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. పాఠశాల విద్యను పూర్తి చేసి 26 ఏళ్లు గడిచినా తమను తీర్చిదిద్దిన గురువులను పూర్వ విద్యార్థులు మరిచిపోకపోవడం గర్వంగా ఉందన్నారు. నేటి విద్యార్థులు కూడా గురువుల విలువ, గౌరవాన్ని గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కదారి మల్లేశం, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కూనవేని మహేందర్, వంగల శ్రీకాంత్, కోట మధుసూదన్, గడ్డమీది మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం

## - సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులర్పించి ఉపాధ్యాయులను సన్మానించిన జువ్వాడి కృష్ణారావు







**కోరుట్ల, సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని కాల్వగడ్డ బాయ్స్ హైస్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్‌తో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

### ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన కృష్ణారావు

అనంతరం పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను జువ్వాడి కృష్ణారావు శాలువాలతో సన్మానించి, విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల సేవలను అభినందించారు. ఉపాధ్యాయుల కృషిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

### రాధాకృష్ణన్ జీవితం ఆదర్శప్రాయం

ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, విద్యావేత్తగా దేశానికి విశేష సేవలందించారని తెలిపారు. 1888 సెప్టెంబర్ 5న జన్మించిన రాధాకృష్ణన్ భారత తొలి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండో రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారని గుర్తుచేశారు. ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన మైసూరు, కలకత్తా విశ్వవిద్యాలయాల్లో తత్వశాస్త్ర ఆచార్యుడిగా సేవలందించారని తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో స్పాల్డింగ్ ప్రొఫెసర్‌గా పనిచేసిన తొలి భారతీయుడిగా అరుదైన గౌరవం పొందారని పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలకు వైస్‌చాన్స్‌లర్‌గా సేవలందించారని తెలిపారు.స్వాతంత్ర్యం అనంతరం 1949 నుంచి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగా పనిచేశారని, 1952 నుంచి 1962 వరకు భారత తొలి ఉపరాష్ట్రపతిగా, 1962 నుంచి 1967 వరకు దేశ రెండో రాష్ట్రపతిగా సేవలందించారని జువ్వాడి కృష్ణారావు వివరించారు.

### విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను నేటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, ఉపాధ్యాయులు విద్యతో పాటు విలువలను కూడా విద్యార్థుల్లో పెంపొందించాలని జువ్వాడి కృష్ణారావు సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, కౌన్సిలర్ షోగ్రాభి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లీ కుమార్తెల అదృశ్యం






**కొడిమ్యాల,సెప్టెంబర్ 5,(ప్రజాజ్యోతి):**

భర్తతో గొడవ కారణంగా ఓ వివాహిత తన ఏడేళ్ల కూతురితో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఘటన కొడిమ్యాల మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామకిష్టాపూర్ గ్రామానికి చెందిన దాసరి హేమ ఈ నెల 4న భర్తతో గొడవ అనంతరం ఎవరికీ చెప్పకుండా ఏడు సంవత్సరాల కుమార్తెతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోవడం జరిగిందని,చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదని, హేమ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గురువులకు ఘన సన్మానం..

## - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## - విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు

## - శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఘనంగా టీచర్స్ డే కార్యక్రమం

## - గురువుల సేవలను కొనియాడిన లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల




**కోరుట్ల, సెప్టెంబర్ 05 ప్రజాజ్యోతి**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో శనివారం శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతూ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ వారికి గౌరవం, అభినందనలు తెలిపారు.




### గురువే జ్ఞానానికి తొలి మెట్టు

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఒక విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల తర్వాత అత్యంత కీలకమైన పాత్ర ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. పాఠ్యాంశాలను బోధించడంతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత వంటి లక్షణాలను పెంపొందించడంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఉపాధ్యాయులు అందించే జ్ఞానం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని, వారి కృషి ఫలితంగానే సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభావంతులు ఎదుగుతున్నారని కొనియాడారు.

### ఉపాధ్యాయుల సేవలకు ఘనమైన గౌరవం

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. ఉపాధ్యాయులను గౌరవించడం ద్వారా సమాజంలో గురువుల పట్ల ఉన్న గౌరవాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయుడు నాటే జ్ఞాన విత్తనాలు తరతరాలకు ఫలాలను అందిస్తాయి అనే సందేశంతో గురువుల గొప్పతనాన్ని వివరించారు.

### సేవా కార్యక్రమాల్లో ముందుండే లయన్స్ క్లబ్

సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యం, సేవా రంగాల్లో తన వంతు కృషి చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని సత్కరించడం ద్వారా విద్యారంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.

### గురువుల పట్ల గౌరవం చాటుకున్న సభ్యులు

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యా రంగానికి చెందిన పలువురు పాల్గొని గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ వారి కృషిని అభినందించారు.

ప్రతి విద్యార్థి విజయానికి వెనుక ఒక గురువు కృషి ఉంటుందని, అలాంటి గురువులను జీవితాంతం గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు.

### విద్యతో పాటు విలువలను నేర్పే గురువులకు వందనం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించే వారే కాకుండా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్తు నిర్మాణానికి మార్గనిర్దేశకులుగా నిలుస్తున్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ వేడుకలు గురువుల పట్ల సమాజానికి ఉన్న గౌరవాన్ని చాటిచెప్పాయి. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగి ఉపాధ్యాయ దినోత్సవ స్ఫూర్తిని చాటింది.